అనుగ్రహ భాషణం చేస్తున్న సాయిదత్త పీఠాధిపతి రామానంద ప్రభూజీ

సమాజంలో మానవత్వ విలువలు పెంపొందాలి

- సాయిదత్త పీఠాధిపతి నిర్మలానంద యోగభారతి

బొమ్మలరామారం, డిసెంబర్ 26 : సమాజంలో మానవత్వ విలువలు పెంపొందాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్మలానంద యోగభారతి అన్నారు. మండలంలోని పెద్దపర్వతాపూర్ లోని సాయిధామం ఆశ్రమంలో సాయిదత్త పీఠాధిపతి రామానంద ప్రభూజీ ఆధ్వర్యంలో, త్రిగుళ్ల మాధవ శర్మ పర్యవేక్షణలో దత్త జయంతిని పునస్కరించుకొని మంగళవారం షష్ట వార్షిక అష్టోత్తర శతకుండాత్మక ఏకాహ్నిక దత్త మహాయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, స్వస్తి వాచనం, అఖండ దీపస్తానం, గురుపూజ, గోపూజ, దత్తాత్రేయ స్వామికి పంచామృత అభిషేకం, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట, గణపతి హోమం, దత్తాత్రేయ మూలమంత్ర గాయత్రీ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మహిళల పాత్ర శక్తివంతమైందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు దేశం గురించి, ఆవు, యజ్ఞం, వేదం గురించి తెలియజేయాలన్నారు. ప్రపంచశాంతికి , సౌభ్రాతృత్వానికి భారతదేశంలోని ఆధ్యాత్మిక శక్తి కారణమవుతుందని అన్నారు. యోగ సాధనతో ఆరోగ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగ సాధన చేయాలని కోరారు. మాతా అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వనాథ పీఠాధిపతి స్వామి దుర్గానందపూరి, చంద్రశేఖర శర్మ, చంద్రారెడ్డి, నర్సింగ్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్, కుక్కదువ్వు రామకృష్ణ, పాపిరెడ్డి, బండి మహేశ్‌గౌడ్, ఉపేందర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు

మంగళహారతులతో పల్లకీ సేవలో పాల్గొన్న మహిళలు

రామన్నపేట, డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని చెన్నకేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పాశుర పఠనం అనంతరం గాతనామర్చన జరిగింది. పురవీధుల్లో గోదాదేవి అమ్మవారి పల్లకీ సేవ నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులతో స్వాగతం పలికారు. పల్లకీని మోసి భక్తిభావం చాటుకున్నారు. ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్, కేఎన్ చారి, పొట్లపల్లి మురళీ, ఇంద్రారెడ్డి, పిట్టల మత్స్యగిరి, ఉదయ్, యశ్వంత్, వెంకటేశ్ పాల్గొన్నారు.

లోకం విడిచి.. ఐదుగురికి జీవం పోసి!

- రోడ్డు ప్రమాదంలో వంగపల్లికి చెందిన జోగు చంద్రయ్యకు బ్రెయిన్ డెడ్
- ఆయన అవయవాలు దానం చేసిన కుటుంబ సభ్యులు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 26 : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన జోగు చంద్రయ్య(48) వ్యవసాయంతోపాటు హమాలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆయన చలించలేని స్థితికి చేరుకున్నాడు. ఇక బతకడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆయన అవయవాలు దానం చేసేందుకు నిర్ణయించారు. చంద్రయ్య ఈ లోకాన్ని విడిచి వెళ్లినా ఆయన అవయవాలు ఇతరులకు ఉపయోగపడాలని భావించి వైద్యుల సూచనలతో అవయవ దానం కోసం ముందుకొచ్చారు.

చంద్రయ్య శనివారం సాయంత్రం 5 గంటలకు యాదగిరిగుట్టకు వెళ్లే దారి వెంట ఉన్న పొలానికి బైక్‌పై వెళ్లి తిరిగి వంగపల్లికి బయల్దేరాడు. ఈ క్రమంలో వంగపల్లి ప్రధాన రోడ్డుపైకి రాగానే హైదరాబాద్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి తన కారులో భార్య, పిల్లలతో లక్ష్మీనర్సింహ స్వామి దర్శనం కోసం యాదగిరిగుట్టకు వస్తుండగా చంద్రయ్య బైక్‌ను ఢీ కొట్టాడు. దాంతో ఆయన తలకు తీవ్ర గాయమై అక్కడే కుప్పకూలాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని భువనగిరి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెదడులో రక్తస్రావం జరిగి బ్రెయిన్‌డెడ్ అయినట్లు గుర్తించారు. మృతుడి భార్య, ఇద్దరు కుమారులు, సమీప బంధువులతో యశోద వైద్య బృందం అవయవదానంపై అవగాహన కల్పించారు. అతని అవయవాలు ఇతరులకు ఉపయోగపడుతాయని సూచించారు. దాంతో మృతుడి కుటుంబ సభ్యులు జీవన్‌దాన్ పథకం కింద ఇతరులకు అవయవాలు దానం చేసేందుకు అంగీకరించారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రి వైద్య బృందం సాయంతో మంగళవారం ఉదయం 5 గంటలకు అవయవ దానం చేపట్టారు. మృతుడు చంద్రయ్య లివర్, కిడ్నీ, గుండె, కళ్లు, ఊపిరితిత్తులను ఉస్మానియా ఆస్పత్రిలో ఐదుగురు రోగులకు దానం చేశారు. ఈ సందర్భంగా మృతుడి భార్య పూలమ్మ, కుమారులు వినయ్, భానుప్రసాద్ మాట్లాడుతూ.. తమ తండ్రి చనిపోయినా ఇతరులకు జీవం పోశాడన్న సంతృప్తి మిగిలిందని పేర్కొన్నారు.

జోగు చంద్రయ్య(ఫైల్)

అయోధ్య రామమందిరం అక్షింతలను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

ఆత్మకూర్(ఎం) శివాలయానికి అయోధ్య రామమందిర అక్షింతలు

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 26 : అయోధ్య రామమందిరం అక్షింతలు, ఆహ్వాన పత్రికలు మంగళవారం మండల కేంద్రంలోని శివాలయానికి చేరాయి. ఈ సందర్భంగా భక్తులు రామమందిరం అక్షింతలకు మండలంలోని లింగరాజ్ పల్లి, సిద్దాపురం, కప్రాయపల్లి గ్రామాల్లోని సీతారామచంద్రస్వామి ఆలయాల్లో పూజలు చేశారు. మండల కేంద్రంలోని శివాలయానికి అక్షింతలను డప్పుచప్పుళ్ల నడుమ తీసుకొచ్చారు. జనవరి 5 నుంచి 15 వరకు గ్రామస్తులందరికీ అయోధ్య రామమందిరం అక్షింతలను పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేశ్, ఎంపీటీసీ యాస కవిత, మాజీ సర్పంచ్‌లు చందర్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మజ్జిగ నరేశ్, ఇంద్రారెడ్డి, ధనలక్ష్మి, అరుణ, సత్యనారాయణ, మధు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన గుడిసె

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

- నాలుగు లక్షల ఆస్తి నష్టం

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26 : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైన ఘటన మండలంలోని వావిళ్లపల్లిలో మంగళవారం జరిగింది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆడపు శంకరయ్య, లక్ష్మమ్మ నిరుపేద వృద్ధ దంపతులు. లక్ష్మమ్మ మానసిక వికలాంగురాలు. మంగళవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరుగడంతో గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదంలో వారు కూడబెట్టిన పింఛన్ డబ్బులతోపాటు ఇతరత్రా కలిపి రూ.1.50 లక్షల నగదు, బియ్యం, బట్టలు, సామగ్రి కాలి బూడిదయ్యాయి. దాదాపు నాలుగు లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | ఉమ్మడి జిల్లా : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపున్న : 9182777638

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

చౌటుప్పల్ : సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీరాములు

చౌటుప్పల్, డిసెంబర్ 26 : పేదల సమస్యల కోసం సీపీఐ నిరంతరం ఉద్యమిస్తున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం బడుగు, బలహీన వర్గాల కోసం పార్టీ చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు కొండూరి వెంకటేశ్, పిల్లి శంకర్, దాసరి అంజయ్య, ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం యాదగిరిగుట్టలో ఘనంగా జరిగాయి. పార్టీ కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఎగురవేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ.. 99 ఏండ్లుగా సీపీఐ బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు, రైతుల కోసం ఎన్నో మహోజ్వల పోరాటాలు చేసిందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మ, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బూరి శ్రీధర్, పేరబోయిన మహేందర్, గోపగాని రాజు, రాయగిరి బాలకిషన్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పల్లెపల్లెనా ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా పార్టీ జెండాలు ఆవిష్కరించి తెలంగాణ సాయుధపోరాట అమర వీరులకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జెల్లి రాములు, జిల్లా నాయకులు ముత్యాలు, పురుషోత్తం, దత్తాద్రి, సత్తయ్య, వెంకన్న, లాల్‌రెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో సీపీఐ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, ఏఐటీయూసీ నాయకుడు గొరిగె నర్సింహ, నాయకులు ఊట్కూరి భగవంతం, యాదగిరి, ఊట్కూరి కృష్ణ, కూనూరు లక్ష్మణ్, ఏనూతల రమేశ్, జగన్నాథం, గాలయ్య, ఎస్.ఎన్ చారి, సింగం మల్లేశం, మీసం యాదగిరి, తోటకూర అంజయ్య, బండ స్వామి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు చిలువేరు అంజయ్య, సుర్గి నర్సింహ, వీరమళ్ల యాదయ్య, కప్పల నర్సింహ, పొట్ట సత్యం, కలకొండ సంజీవ పాల్గొన్నారు.